# ఒక క్షణం ఆనందం

పసుమర్తి రమణారావు

అదృష్టం కలిసివస్తె అంతా విచిత్రంగా జరుగుతుంది. అసలు అనుకోకుండానే జీవితంలో మార్పులు కలుగుతయి. అంతమంది జనంయింకా వున్నారుకదా, వాళ్ళందరికీఅబ్బకూడదు ఆయోగం ఇదికేవలం మనభాగ్యానికే. మనపరిస్థితిపై భగవంతుడికి ఈ రోజా దృష్టిమరలింది - అయినా ఆపర్సుపోవటం, మనకేదొరకటం - అబ్బా! ఎంత బరువు. యేముందో అందులో? నేనుదాన్ని సేవాదళ ఆఫీసుకు తీసుకువెళ్ళాను. నాకు ఆబుద్ధి ఎందుకుకలిగింది - అందులో ఎంతో సొమ్ము ఉండవచ్చునుగదా - కొద్దిరోజులు చెన్నపట్నంలోనైనా రాజభోగం గడపవచ్చునుకదా-సేవాదళ ఆఫీసుకు ఎందుకు ఎట్లా నడిచానో - నాకుదేవుడు ఆబుద్ధి ఎందుకిచ్చాడో తెలియదు. బహుశః నీవే ఈపర్సు తీశావు యిందులోయింకా సొమ్ము వుండాలని వాళ్లు నన్ను అనుమానించి బాధలుకూడా పెట్టొచ్చు-యింతకి మనవేళా విశేషం మంచిది. వాలంటీరు చేతులో పెట్టకముందే - "అబ్బ మీదగ్గరవుందా! దయచేసి యిప్పించండి, ఆపర్సునాది" అని అతి దీనంగా అడుగుతుంటె, నాకు ఆశ్చర్యంవేసింది. ఎవళ్ల సొమ్ముకివాళ్లుఅధికార్లుకారుకదా ఈరోజుల్లో తిరుగుమాటలేకుండయిచ్చేశానుఆకలిగినఆనందం సంతోషం చెప్పలేను. వాలంటీరు ఆగండి "అట్లా రుజువు పరచండె యివ్వటానికి వీలులే"దన్నాడు నాకు వాణ్ణి నరికివేద్దామనిపించింది దేవతలు దిగివచ్చినా మాట్లాడదేమో అనుగాంభీర్యము, ముగ్ధసౌందర్యము, నన్ను తన్మయత్వం చెందించకలిగినప్పుడు, ఈసొమ్ము యేమిటి నా పర్సుకూడా ఇచ్చేద్దామనిపించింది - కాని అది ఉత్తదేగా!!

ఆమె యేమీ అనలేదు, నిర్ఘాంత పడిచూచింది - మళ్లీ చూచింది - ఆచూపులు - కవులు వర్ణించేవి సర్వసాధారణం - ఆమె ఆపర్సులోంచి ఒక కార్డు తీసియిచ్చింది - "మాయింటికి ఒకమాటుదయచేయండి" చాలు యింకేమికావాలి? చూస్తూ చూస్తూ కారులో తుర్రుమని మాయమయింది, నాకుఅంతా అయోమయం - పెర్రివాడిలాగ చూస్తున్నాను, ఎంతసేపు అయిందో, అయినా యింతమాత్రనికే ఎందుకింతవెర్రి! సినీమాల్లో, పుస్తకాల్లో కథలల్లే జరుగుతాయీ, మనబ్రతుక్కు- బయిలుదేరివెళ్లాను లాడ్జికి.

యథాప్రకారం అయ్యరు పెట్టేతగాదా బాధలు తీర్చుకుని, నాల్గుమెతుకులు నోట్లోవేసుకుని గదిలోకి చేరాను. ఆరోజు అయ్యరు మామూలుకన్నా ఎక్కువేఅన్నా నాకుయేమి అనుపించలా - పైగా దైర్యగా వస్తుందిలేవయ్యా మనియార్డరు యిచ్చేస్తాను అనికూడా అనగలిగాను, రాత్రిఅంతా జాగరణ - నిద్రరాదే - ఎగ్గిబిషన్ - కారు- పర్సు-అబ్బ మీదగ్గరవుందా!" యిదేధోరణి - తెల్లవారిఎట్లా వెళ్లటం - దరిద్రం ఉన్నరెండు ప్యాంట్లయినా సక్రమమైన పద్ధతిలో లేవు - యేమయినా సరే, చాకలి పాదాలైనా పట్టుకుని, రేపు ఒక సెట్టు గుడ్డలు తెచ్చుకోవాలని నిశ్చయించాను. పాపంపెరిగినట్లె పెరిగి పోయింది పాడుగడ్డము, పాతబ్లేడుకి కాస్త పదునెక్కించి కాట్లుగీట్లతో పవిముగించాను. తంటాలుపడి అలంకరించుకుని ఒక్కమాటు అద్దంలోకిచూచుకున్నాను - నేనుకూడా మారి నట్లైవున్నాను - చెంపలు చిగురించినట్లు

న్నయి. మామూలు ప్రకారం మళ్లీ అయ్యరుచేత మంత్రపుష్పంవినిది ఒయటకివేశాను-ఒక్కగంతు నడిచి నడిచి ఎల్లాగో అల్లాగు చేరాను కాని ఆయిల్లు దొరకదే ఎంతతిరిగినా. అన్నీ పెద్దపెద్ద బంగళాలే- చివరకి కార్డుపైవ్రాశివున్న "ద్వారక" అనేపేరే గోడపై చెక్కబడియున్నది యిదేనేమో -యింతపెద్ద బంగళా - ఛా ద్వారక వీధిపేరేమో తెలియటంలేదు. అయోమయం చెమటలు కారిపో తున్నయి - ఆకలి అప్పుడే తీవ్రరూపం దాలుస్తు న్నది. ఎవరయినా కనపడతారేమో అడుగుదా మంటే అంతా బుర్రు బుర్రు మని కారులేగాని, ఎవ్వరూ నడిచి వెళ్లేమనలాంటి అదృష్టవంతులు కనబడరే - అయ్యగారూ ! అన్నది ఒకమనిషి - వెనకతిరిగిచూచాను. ఆబంగళాలోంచే వచ్చింది కాబోలు - "అమ్మగారు రమ్మంటున్నారు" అన్నది ఎవరో ! తలకాయ ఊపాను. మాయం చేసినట్లయిం?- ఆమె వెంట వెంట నడిచాను విశాల మైన పెద్దతోట - మధ్యన గొప్పభవనం - పాలరాతి మెట్లవరుస - ఎట్లా ఎక్కానో ఎంతసే పట్లో ఎక్కగలిగానో తెలియదు. గుండె అదురు తోంది - ఎందుకు - రోజూ ఒకకొత్త ఆఫీసడను చూచినా, వెయ్యినోళ్లనీకు ఉద్యోగం లేదనివినా రోజూ అయ్యరుకట్నాలు చులకనగా అందుకునే నాహృదయం - ఎందుకో అదురుతోంది. ఇదిశుభ శూచకమేమో ! ! ఆదివ్య సుందరభవనం. గది లోంచి గదిలోకిదారి - తీరు తీరు బొమ్మలు ! ఖరీ దైనఫర్నీచరు ! బీరువాలు ! అద్దాలు ! అక్రిందపర చిన సిలుకుజంపఖానా, ఎంతసున్నితంగావున్నది- నేను నడుస్తుంటె గుండెలో బరువు తగ్గి నేను సజీవంగానే యున్నానా అని అనుపించింది. వెర్రి వాడిలాగా నోరుతెరుచుకు ఆరిపోయే పెదిమెలని తడుపుకుంటూ. చూస్తున్నాను - సుగంధపూరిత మయిన చల్లనిగాలి ఎక్కడిది !

"ఇలాదయచేయండి"

ఉలిక్కి పడ్డాను.

"నమస్కారం. మీ కోసమే యెదురు చూస్తున్నాను"

అదేసుందర విగ్రహం-నానోటమాట రాలేదు-

"అల్లాచూస్తారేం, మరేం ఫరవాలేదు. యిల్లా యీసోఫాలో దయచేయండి"

కొంచెంతెలివి తెచ్చుకునికూర్చున్నాను. ఆమె కూడా నాప్రక్కనే కూచున్నది. మళ్లీగుండెలు శరవేగ గమనం దాల్చినయి. ఆదివ్యసుందర విగ్రహం - మళ్లీ అచటి పరిసర వస్తువులు - సిల్కుజంఖానా-దానిపై నావెధవ బాటాబూడ్సులు చూచుకుంటే చాలా అసహ్యం వేసింది. నాపై నాకే విరక్తి పుట్టింది. బ్రతికే వుండాలంటే యిటువంటి దశతో కూడినదై యుండాలి. లేక పోతే ఎందుకు. మనదీ ఒక బ్రతుకేనా - దీని కన్నా చావుమేలుకాదూ! విరక్తినుంచి వేదాంతం లో కూడా పడ్డాను. పూర్వజన్మ సుకృతఫలం. అని యింకా ఏమేమో అనే మా ముసలమ్మ మాటలు జ్ఞాపకానికి వస్తున్నాయి. నాకు భక్తి, విశ్వాసం గౌరవము కలిగినయి. ఇంకాయేమిటో యేమేమిటో- అద్దాలు వెయ్యి మొగాలు చూపెదు తున్నయి. చల్లగాలి ఎక్కడిది ? తలమీదఫ్యాను కాబోలు గిర్రుగిర్రుమని తిరుగుతున్నది. ఈచెమ టలు ఎందుకు పోస్తున్నయి. కర్చీఫ్‌యేది? అసలు మనకు యేదీ లేనేలేదుగా ! కాఫీ ఫలహారాలతో అమర్చబడిన ఒక తోవుడుబల్ల తయారయింది.

"మొదలు పెట్టండి"

ఆజ్ఞగా పాలించాను. ఆమె నావంక ఒకసారి చూసింది. నేనూ చూచాను. ఆచూపులు యేమిటి ? అర్థంలేదు - చిరునవ్వు - నేనూ నవ్వాను - యిద్దరం నవ్వాము - నవ్వేనవ్వు - వెర్రినవ్వు - ఫలహారం ముగించాము,

"మీదీవూరు కాదల్లేవుంది. మనదేశపు పోలి కలు మీ ముఖాన రుజువు పరుస్తున్నయి'' అన్నదా సూక్ష్మగ్రాహి - ఒకనాటి స్నేహమైనా అంత చనువుగా మాట్లాడిందంటే ఆశ్చర్యం కూడాను!

అసలు యిటువంటివారు మాట్లాడటమే గొప్ప ఆశ్చర్యం.

చెప్పాను. "మీరీ ఊళ్లోనే వుంటున్నారా ?" ప్రశ్న పరంపరలు మొదలయినయి. బడిపంతులకి పాఠం అప్పగించినట్లు బతుకంతా చెప్పేసుకున్నాను. దాచలేదు. అబద్దాలు చెప్పలేదు! నా చరిత్ర అంతా విని చులకన చేస్తుందేమో ? నన్ను యేదో గొప్పవాడుగా భావించిన తను, నా ఈ చరిత్ర విని, నిరసన దృష్టితో చూస్తుందేమో - హీన స్థితి వింటే ఎవరికైనా చిరాకు పుడుతుంది. అందులో యిటువంటి వారికి మరీను. కాని ఎల్లాదాచను. నేనుదాచినా నా మొగమునుబట్టి అయినా తెలిసిపోతుందిగా ? ప్రతిరోజూ నేను నౌకరీలకని వెళ్ళి నిరాశ చెందిన ఘట్టాలువిని నవ్వుతుందనుకున్నాను. కాని ఆమె ముఖంమారింది. వాడింది. దీర్ఘశ్వాశలేస్తున్నది. ఆశ్చర్యం. ఆమెహృదయం సముద్రం కాబోలు - కొంత ధైర్యంగలిగింది

"అసహ్యం వేస్తున్నాదా?"

"అసహ్యంగా లేదు బాధగా ఉంది"

ఆశ్చర్యంవేసింది- ఈమెకేమిబాధ- అయ్యేరు తగాదానా - నిరుద్యోగ సమస్యనా - వాషింగ్‌కం పెనీవాడి బాకీనా - యేమిటి ! ! ! తన చరిత్రకూడా క్లుప్తంగా చెప్పింది. తనొకతార !!!! ఆశ్చరం ఈ తారలను చూడటానికే కాదూ, ప్రజలు వెర్రివాళ్లవుతారు - అటువంటి తారామణితో నేను.... నాకు కొంత గర్వంకూడా యేర్పడ్డది.

చిన్నతనంలో యిల్లు వదిలాను - నాసౌఖ్యం నశించింది- ఈఊరుచేరాను. నానాబాధలు పడ్డాను ఉపవాసాలు చేశాను - కాని యేదోవిధంగా బ్రతకకలిగాము. నాకుయౌవనం వచ్చింది. విషమపరిస్థితి కలిగింది. స్థిరమైన యిల్లు వాకిలి యేర్పరుచుకోక తప్పిందికాదు-సినీమాలకిజోరు హెచ్చింది తారలకి గిరాకీకలిగింది - అదృష్టం అందుకుంది - నేనొక తారనయాను. కాని యింకా కఠినపరిస్థితి కలిగింది, ఆవి నా మందిరోజులు- నా చిన్నతనం నుంచి చూస్తూ పనినేర్పిన తాతలుకూడా నాయౌవనంతో ఆడుకోవాలనిఆశలు కలిగివున్నట్లుగ్రహించగలుగుతున్నాను. మేనేజర్లని. డైరెక్టర్లని నాతోటి యాక్టర్లని. సంతోషంగావుంచి యింకానావున్నతికి ప్రయత్నం చేయటానికి సాధరణంగా యితరులు చేసే ప్రయత్నాన్ని నేను చేయలేక పోతున్నాను. చేయలేనుకూడా - నాకు విరక్తిపుడుతున్నది. విషపునవ్వులు నవ్వి - దొంగమాటలుచెప్పి యింతవరకుకూ నెట్టుకురాగలిగాను - కానియికనాతరంగాదు-నాకువేరేదిక్కులేదు కెమెరామేన్‌కి వాలుచూపు అందకపోతే క్లోజప్‌యియ్యడు- చిరునవ్వు చూపకపోతే ఢీలాపడతాడు డైరెక్టరు - ఒరుసుకుతిరగకపోతే హీరో గారు నటించలేరు. చివరకి జడకుచ్చులు ఎగురవేసి గంతులు వేయనిదే ప్రారంభించడు మేకప్ ఛీఫ్ అసలు కాస్త కొంగుజారవైచి వెర్రిచూపులు చూడనిదేసిపార్సు చెయ్యడు ప్రొడక్షన్ మేనేజరు ఉహూలు - అహాలు కొట్టి ఇల్లపైవ్రాలి కళ్ళు ఆర్పుతూ మాట్లాడనిదే ఉద్యోగమే యివ్వడు ప్రొడ్యూసరు, ఇన్ని గండాలలోంచి బయటపడ్డా, వెధవ బేడా కాని టిక్కట్టు పుచ్చుకున్నవాడు కూడా యిష్టమొచ్చినట్లు పేల్తాడు- వెర్రి ఎత్తిస్తారు ఈ సినీమా పత్రికలవాళ్ళు - ఇది ఒక జీవితం, యిదే నా బ్రతుకు - యిదే నా ఆనందంఅని యింకా ఆమెయేమేమిటోఅంటూంటే నాకుతోచటంలా- ఆశ్చర్యం ఆమె కంటనీరు నాకు జాలివేసింది - దగ్గరికి జరిగి ఆమె భుజాలను పట్టుకున్నాను. పొరపాటు ఆమె యేమనుకుంటుందో - నా హృదయాన వాలింది - అయోమయం - కళ్ళు చీకట్లు కమ్మినయి - ఎంతసేపు అట్లా వున్నామో మాకు తెలియదు.

"ఎన్నడూ ఎవరికీ చెప్పని నా చరిత్ర ఎందుకో మీకు చెప్పాను - నన్ను అన్యధా తలంచరు కదూ।"

ఆమె కళ్ళలోకి చూచాను - చెక్కు చెదరని యౌవనజ్యోతి కనుపిస్తున్నది.

"మీరు నావారు" అరె యిదల్లా? తలకాయి ఊపాను -

"దేవుడు మనలని ఈ విధంగా సంఘటన పరిచాడు."

"క్షమించండి నేను మీకు తగినదాననుగాను కాని........"

"మీరు నిజంగా నా అదృష్టంకొద్దీ..."

"మీరు నన్ను పొగిడి అవమానపరచకండి''

మరొకసారి ఆమె లావణ్య హృదయాన్ని నా గుండెలకి అదుముకున్నాను.

ఆమె తలలోని పువ్వుల సువాసనలు నన్ను వెర్రివాణ్ణి చేస్తున్నయి-నామతి చెలింపచేస్తున్నయి- ఆమె తలని ఒకమారు........

మీరు నన్ను ఎల్లకాలం వదలరుకదూ-

మళ్లీ సమస్య - ఎల్లా - వివాహమా.... ఈమె ఒక సినీమా తారనే!.... మావాళ్ళందరికీ తెలుస్తే యేమనుకుంటారు - అనుకునే దేమిటి? ఒక ఆడదే తనకు తానై వలచినప్పుడు, కాదనటమా- ఛా - యింతటి చక్కని దాంపత్యం ఎవరికి కలుగుతుంది - కాని స్నేహితులు నన్నొక పక్షీంద్రుడిగా భావిస్తారేమో పెళ్ళిచేసుకుంటాముగా. ఫలాని ఆమె భర్త అని అంటారే గాని. ఫలాని ఆయన అన్న గొప్ప మన కవుతె రాదుగా- పైగా ప్రతివాడు దాని మొగుడురా! వెధవకి మల్లె పక్కని కూచుని పోతాడు, దానికి పీడెక్కడ జత అని ప్రజలు అనుకోరూ? పోనీ వాళ్ళు మన ముందు అనరుగా...అన్నా మన కేమిలెక్క - ఇప్పుడు తారలు మటుకు పెళ్ళిళ్ళు చేసుకుని భర్త లనబడేవాళ్ళతో తిరుగటంలా - కాని ఆమె షూటింగుకని వెళ్తే ఆమె చీరలు మనం మొయ్యాల్సి వస్తుందేమో? తప్పేమి - మేకపు రూములో ఒంటరిగా వాడు చేస్తుంటే నేను ఓర్వగలనా? డైరెక్టర్లు, నిర్మాతలు, నన్ను చూచి విసుక్కోరూ! అయినా ఈ ముద్దుల గువ్వనిచూచి అయినా మర్యాద చేస్తారుగా - ఒక ఆడదానివల్ల కలిగే గౌరవము ఒక గౌరవమా? వీలేదు - నేను పక్షీంద్రుడని అనుపించుకోలేను. అంగాలు మోసుకుని తిరగటం నాచేతగాదు ప్రతి ప్రొడ్యూసరికి నాభార్య అన బడు దాని అందాన్ని చూపుతూ తిరగగలనా? నా వల్లగాదు - నేను చేయలేను. మెదడులో కల్లోలం ఏర్పడ్డది - లాఠీచార్జీలు జరిగినయి - ఆమె నా ఒళ్లోకి మెల్లిగా వాలింది. అతి దీనంగా చూస్తున్నది.

"ఇష్టంలేదా? యేమిటి ఆలోచన?"

బదులు చెప్పకపోయినాను. యిప్పుడు ఎంత మంది లేరు నేనింత దరిద్ర మనుభవిస్తుంటే ఎవరు చూస్తున్నారు. ఎవరు తీరుస్తున్నారు - రోజూ తిరిగి తిన్నా తినకపోయినా, ముస్తాబయి ప్రతివాడి ముందుకి, ఉద్యోగం యిస్తావా అని నిరాశతో తిరిగిరావటంలేదు. ఇదిమటుకు అవమానం కదూ! రోజూ అర్జెంటు గుడ్డలు వుతికించివున్న రెండు ప్యాంట్లకికూడా ఆయుర్దాయం తీరింది. తిండికిగూడా గడవటంలేదు. యేదీ లేకుండా మంది దృష్టిలో అవమానం పొందటం కంటె- యేదో కొంతవుండి పొందటం మేలు కదూ!! ఇప్పటికే నాకున్న ఆ రెకరాల మాగాణికి స్వస్తిచెప్పాను. అది కేవలం వాషింగ్ కంపెనీలకి, బూటు పాలీషులకి, బ్లేడ్లకి, మిగిలింది బస్సువాళ్ళకి, అప్పుడప్పుడు క్యాప్స్టన్ సిగరెట్లకి చెల్లయింది. యిక విషం తాగుదామన్నా చిల్లిగవ్వలేదు. రోజూ అయ్యరు తగాదా - చాలురా బాబు ఈ సంఘం - ఈ మర్యాద-నడిచి వస్తున్న లక్ష్మిని కాళ్ళదన్నుతానా! ఒప్పుకున్నాను. ఒక్కసారిగా కళలు మారినయి. దీర్ఘశ్వాస - కళ్లు బరువెక్కినయి - మూతలు పడ్డయి - యిద్దరం - అయోమయం.

రెండోరోజు పత్రికల్లో మా ఫోటోలు వచ్చినయి. ఊరంతా తెలిసిపోయింది. విందులమీద విందులు, ఎంతమంది జనం. ఎన్ని కానుకలు అంతా మాయపత్రికలవాళ్ళు, సినిమాలవాళ్లు, షావుకార్లు, ఎంతమందో అసలు తీరుబడిలేదు. కాలచక్రం గిర్రున తిరుగుతోంది. ఇద్దరం కలిసి కారులో తిరుగుతున్నాము - ఇదివరకు నేను తిరిగిన కంపెనీల వాళ్ళంతా - నా యింటికి వస్తున్నారు. విదిలించి మాట్లాడిన వాళ్ళంతా మా యింటి పారావాడికి సలాములు చేస్తున్నారు. ఉద్యోగం లేదన్నవాళ్ళంతా గుప్త బహుమానాలు పంపుతున్నారు. కాలు కదపకముందే వెయ్యి కాళ్ళు సిద్ధంగా వున్నయి. అంతా సాఫీగా జోరుగా సాగుతున్నది. ఆవిడా నేను కారులో బయలుదేరాము, దారిలో ఎగ్జిబిషన్ - చూద్దామన్నది, జనం కిటకిటలాడుతున్నారు గాజులు తయారుచేస్తున్నారు - ఈవిడకి గాజులంటే సరదా. దూరాము క్యూలోకి - చాలామంది ఆడవాళ్లే వున్నారు. నేను కొద్దిగా జంకాను. ఆమె ముందు - నేను వెనుక - ఒకటే తోపుడు. ఎంత అనాగరికత - ఆమె ముందుకు సాగిందల్లెవుంది - బయటికి వచ్చాను. లేదు. వెతికాను లేదు- వెర్రి యెత్తుతున్నాది, వెయ్యి కొత్తకెనడియన్ యింజనులు అరచినట్లున్నది. క్యూసిస్టమునకు కొటోలు తాడు గట్టారు. కాలు తగిలింది. క్రింద పడ్డాను పళ్ళు విరిగినట్టున్నయ్! అబ్బ కళ్ళు తెరిచాను, అయోమయం - తలుపు కొట్టిన చప్పుడు లేచి తెరిచాను. అయ్యరు హాజరు.

"యేమియీ నీవు, మనియార్డరువద్దు యేమి వద్దు, సామాను యిక్కడపెట్టి కూముఖాళీచేసిపో అవతల దుడ్డుయిచ్చి యెత్తుకొనిపో" అన్నాడు, యమకింకరుడులాగ. అరగంటవరకు స్పృహ రాలేదు. భగవంతుడా ఇదేనా నీ చల్లనిచూపు.

# ★ గబ్బిలం ★

బి. రామయ్య

ఉదయం తొమ్మిదిన్నర గంటలయ్యేసరికి ఆ బండి మా లాడ్జి ముందు నుంచివెళ్తుంది. కలెక్టరు గారి అమ్మాయి లలిత కాలేజీలో ఇంటరు చదువుతోంది. రెండో సంవత్సరం. మామూర్తి కూడా ఇంటరే చదువుతున్నాడు. - ఎండనక వాననక మూర్తి ఆ బండి వెనకాలే నడిచి కాలేజీకి వెళ్ళటం, మళ్ళీ సాయంకాలం వాళ్ళింటివరకూ బండి వెనకాలే నడిచి దిగబెట్టి తిరిగి లాడ్జికి చేరుకోవటం పరిపాటయి పోయింది. కాని ఏంలాభం? ఆ అమ్మాయి వీడివైపు చూడనైనా చూడదు.

రెండు సంవత్సరాలు ఇలా తిరిగి తిరిగి నాలుగు జతల చాటాజోళ్ళు అరిగి పొయ్యాయి. అనేక సార్లు చెప్పి చూచాను. లాభం లేక పోయింది. "సరే నీయిష్టం" అని వదలేశాను.

ఆవేళ కూడారోజులాగానే మావాడు నీటుగా తయారై బండిరాగానే వెంకాలేనడ్చిపోతున్నాడు అనుకోకుండా ఆరోజున నేనుకూడా వెనకాలే నడవటం తటస్థించింది. బండి కాలేజి దగ్గర ఆగింది...ఆ అమ్మాయి పిలిచింది...

దూరాన్నిఉన్న నేను ఆశ్చర్యపడ్డాను, వాడి కష్టానికి ఫలితం దక్కిందనుకున్నాను.

పిలవగానే మూర్తి రెట్టించిన ఉత్సాహంతో జేబు రుమాలు తీసి తుడుచుకుంటూ ఆ అమ్మాయిని సమీపించాడు.

"మీమేలు మరువలేనండీ" అంది మెల్లగా

"ఆ దానికేంలెండి" అని ఇంకా ఏదో అనబోయాడు మూర్తి.

"మీరు చాలా మంచి వారండీ"

"అయ్యో! ఎంతమాట" మూర్తి లోపల్లోపల ఉబ్బి పోతున్నాడు.

పాపం నాకోసం చాలా శ్రమపడుతున్నారు.

"ఆ అంత మాత్రానికే అంతలా అభినందించాలా! ఏదో ఇన్నాళ్ళు మీకోసం..." మూర్తి సిగ్గుతో చచ్చి పోతున్నాడు.

"ఔను! అదే నండీ మళ్ళా మీరు కనపడతారో కనపడరో అని విచారిస్తున్నాను"

"ఏం అదేం!"

"ఏం లేదు లెండి ఇంక దయ చేయ్యండి. మా నాన్నకు గుంటూరు బదిలీ ఐంది"